# శ్రీమద్భగవద్గీత : 14 వ అధ్యాయం

# గుణత్రయ విభాగయోగం



: వ్యాఖ్యాత :

**“అభినవ వ్యాస“, “జ్ఞానప్రపూర్ణ“**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225

# పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)**

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట

Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం...................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............... 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ...............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................. 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు .................................. 100/-
11. కేనోపనిషత్తు ...........................................100/-
12. కైవల్యోపనిషత్తు ........................................ 150/-
13. కఠోపనిషత్తు ........................................ 350/-
14. ముండకోపనిషత్తు .................................... 200/-
15. మాండూక్యోపనిషత్తు ................................ 200/-
16. ముక్తికోపనిషత్తు ...................................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ............................. 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ............................ 300/-
19. గీతమాలిక ..............................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ............... 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

## : ఉపోద్ఘాతం :

త్రయం అంటే మూడు. గుణత్రయం అంటే మూడు గుణాలు. అవే సత్త్వరజస్తమోగుణాలు. ఈ మూడు గుణాలను విభాగించి తెలుసుకొనే అధ్యాయం గనుక ఇది గుణత్రయ విభాగయోగం అన్నారు.

12వ అధ్యాయం భక్తి యోగం. అది పూర్తిగావటంతోనే 13నుండి 18వరకు గల ఆరు అధ్యాయాలలో భగవానుడు అఖండజ్ఞానబోధను చేశాడు. ఇలా భక్తిని గురించి చెప్పినతరువాతనే జ్ఞానబోధనెందుకు ప్రారంభించినట్లు? భగవద్గీతను ముగించి, భగవానుడు దీనిని ఎవరికి చెప్పాలో తెలియచేశాడు.

**శ్లో :** "ఇదంతే నా తపస్కాయ నా భక్తాయ కదాచన

న చా శుశ్రూషవే వాచ్యం నచమాం యోభ్య సూయతి" (18 అ 67శ్లో)

"ఈ జ్ఞానాన్ని తపస్సు చెయ్యనివానికి, భక్తుడు కానివానికి, గురుసేవ చెయ్యనివానికి, నన్ను ద్వేషించేవానికి చెప్పరాదు." అని గీతాబోధ చివరలో భగవానుడు చెప్పటం జరిగింది. అంటే అలాంటివానికి ఈ జ్ఞానాన్ని చెప్పినా ప్రయోజనం లేదు - అని. కనుక భక్తుడైనవానికే జ్ఞానబోధను తెలుసుకొనే అర్హత. 13వ అధ్యాయం 19వ శ్లోకంలో "మద్భక్త ఏతద్విజ్ఞాయ"- నా భక్తుడే ఈ జ్ఞానాన్ని తెలుసుకోగలుగుతాడు. - అని కూడా చెప్పాడు భగవానుడు. అంటే భక్తుడైనవానికే జ్ఞానాన్ని పొందే అర్హత ఉన్నది - అని అర్థం.

అందుకే భక్తియోగాన్ని చెప్పిన వెంటనే జ్ఞానషట్కం ద్వారా అఖండ జ్ఞానబోధను ప్రారంభించాడు భగవానుడు.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

13వ అధ్యాయంలో క్షేత్రక్షేత్రజ్ఞుల యొక్క లక్షణాలను చెప్పి వాటిని విభాగించే పద్ధతిని వివరించాడు.

క్షేత్రమంటే శరీరమని, క్షేత్రజ్ఞుడంటే ఈ శరీరాన్ని తెలుసుకొనేవాడు - దీనిని ఆడించేవాడు - అని, అతడే ఆత్మయని, ఆత్మయే పరమాత్మయని తెలియ చేశాడు. ఆ తరువాత ప్రకృతి-పురుషుల పేరుతో ఇదే విషయాన్ని మరొక రూపంలో మార్చి చెప్పటం జరిగింది.

ఈ జగత్తులోని స్థావర జంగమాలన్ని ప్రకృతి-పురుష సమ్మేళనం వల్లనే ఉద్భవించినవని చెబుతూ - ప్రకృతిలో (వాసనల ప్రకృతిలో) ప్రతిఫలించాడు పురుషుడు. ప్రకృతి మారిపోతూ ఉంటే పురుషుడు ఆ మార్పులను తనపై ఆపాదించుకుంటూ వేరువేరు యోనులలో పుడుతూ ఉంటాడని, అలా మార్పులను తనపై ఆపాదించుకొనుటకు కారణం ప్రకృతి నుండి పుట్టిన గుణాలతో, అతడి సంయోగమేనని 22వ శ్లోకంలో చెప్పటం జరిగింది.

ఒక వ్యక్తి నాటకంలో స్త్రీ పాత్రను పోషిస్తున్నాడు. స్త్రీ వేషంలో, స్త్రీ యొక్క హావభావాలను ప్రదర్శిస్తూ ఆ పాత్రలో జీవిస్తున్నాడు. అతడు అలా ప్రవర్తించడానికి కారణం ఆ పాత్ర యొక్క స్వభావము, గుణాలే. అలాగే పురుషుడు ప్రకృతి గుణాలతో సంయోగం చెందటం వల్ల తనను తాను మరచిపోతున్నాడు. మళ్లీ తన స్థితిలో తాను ఉండాలంటే ఆ గుణాల పట్టు నుండి విడిపించుకోవాలి. అలా విడిపించుకోవాలంటే ఆ గుణాల యొక్క పుట్టుకను, లక్షణాలను, స్వభావాన్ని, వాటి బలాన్ని, బలహీనతలను తెలుసుకోవాలి. వీటన్నిటిని తెలియచెప్పే అవకాశం 13వ అధ్యాయంలో



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

భగవానునికి లభించలేదు. ఈ గుణాల గురించిన వివరాలను తెలియచెప్ప కుండానే అక్కడ ప్రకృతి - పురుషులను వేరుచేసే వివేకాన్ని అందించే ప్రయత్నం జరిగింది.

అయితే అర్జునునికి అక్కడే సందేహం వచ్చి ఉండవచ్చు. ప్రకృతి నుండి పురుషుణ్ణి వేరుచేయాలంటే ప్రకృతియొక్క గుణాల సాంగత్యాన్ని తొలగించాలి గదా! అలా తొలగించాలంటే అసలు మనలో ఏఏ గుణాలు ఉంటాయి? ఆ గుణాలతో జీవుడికి ఎలా సంయోగం కలుగుతున్నది? ఆ గుణాలు పురుషుణ్ణి ఎలా బంధించ గలుగుతున్నాయి ? ఏ గుణాల ప్రభావం వల్ల ఏ జన్మలు వస్తున్నాయి ? ఈ గుణాల నుండి విడివడే ఉపాయం ఏమిటి ? గుణాలనుండి విడివడిన సిద్ధపురుషుడు - గుణాతీతుడు ఈ లోకంలో ఎలా వ్యవహరిస్తాడు ? అనే సందేహాలు అక్కడే కలిగిఉండవచ్చు. కాని అర్జునునికి ఈ సందేహాలను వ్యక్తంచేసే అవకాశం రాలేదు. అయినప్పటికీ భగవంతుడు సర్వజ్ఞుడు గనుక శిష్యుని మనస్సులోని సందేహాలను కనిపెట్టి ఈ అధ్యాయాన్ని ప్రత్యేకంగా కేటాయించాడు.

అందుకే త్రిగుణాలంటే ఏమిటి ? వాటి పుట్టుపూర్వోత్తరాలేమిటి ? వాటి లక్షణాలు, కర్మధర్మాలు, అవి జీవుణ్ణి ఎలా బంధిస్తాయి? ఎలా వృద్ధి చెందుతాయి? అనే విషయాలను; ఏ లక్షణాలు ప్రబలంగా ఉన్నప్పుడు ఏ గుణాలున్నట్లు? ఏ గుణాలు ప్రబలంగా ఉన్నప్పుడు మరణిస్తే ఎటువంటి జన్మలు వస్తాయి? అనే విషయాలను పూర్తిగ వివరించి చివరకు అర్జునుని ప్రశ్నతో



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

గుణాలన్నీ వదిలిన గుణాతీతుడైన సిద్ధపురుషుడు ఎలాంటి లక్షణాలు కలిగిఉంటాడో, ఎలా వ్యవహరిస్తాడో తెలియచేశాడు.

13వ అధ్యాయంలో చెప్పకుండా వదిలిన విషయాలకొనసాగింపే ఈ 14వ అధ్యాయం. అందుకే అర్జునుని ప్రశ్నతో పనిలేకుండా నేరుగా బోధ ప్రారంభమైంది. ప్రత్యేకంగా మూడు గుణాల గురించి చెప్పిన అధ్యాయం గనుక దీనికి గుణత్రయ విభాగయోగం అని పేరు పెట్టడం జరిగింది.

అధ్యాయం చిన్నదే అయినా ఇందులోని వస్తువు ఎంతో విలువైనది, ఉపయోగకరమైనది. జీవుడు దేవుడయ్యేందుకు - ఇంకా చెప్పాలంటే జీవుడు దేవుడేనని తెలియచెప్పేది ఈ అధ్యాయం.

ఒకే పరమాత్మ అనేక క్షేత్రాలలో ప్రతిఫలించినప్పుడు, జీవుళ్ళు అని పిలువబడుతున్నారు. అయితే జీవుళ్ళంతా ఒక్కటిగా ఉంటున్నారా ? లేదు. వేరువేరు రూపాలతో, స్వభావాలతో ఉంటున్నారు. కారణం ఏమిటి? క్షేత్రాల యొక్క గుణాలలోని బేధాలవల్లనే. ఒకే కరెంటు అన్ని బల్బులలోనికి, అన్ని పరికరాలలోనికి వస్తున్నది. అయితే అన్ని పరికరాలు ఒక్కటిగా ఉంటున్నాయా? లేదు. బల్బు వెలిగి కాంతినిస్తుంది. ఫ్యాను తిరిగి గాలినిస్తున్నది. ఫ్రిజ్ వస్తువులను చల్లబరుస్తున్నది. హీటరు నీటిని వేడి చేస్తున్నది. దీనికి కారణం ఆయా పరికరాలలోని తేడాల వల్లనే.

అలాగే జీవుళ్ళంతా ఒక్క విధంగా ఉండకపోవటానికి కారణం ప్రకృతి యొక్క (క్షేత్రాలయొక్క) గుణసంయోగం వల్లనే. ఈ సంయోగం వదిలించు కుంటే జీవుడు పరమాత్మే అవుతాడు.

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం......................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .......150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ........................... 100/-
11. కేనోపనిషత్తు .....................................100/-
12. కైవల్యోపనిషత్తు ................................. 150/-
13. కఠోపనిషత్తు ................................. 350/-
14. ముండకోపనిషత్తు ............................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ......................... 200/-
16. ముక్తికోపనిషత్తు ............................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ........................ 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ........................ 300/-
19. గీతమాలిక ........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) .............. 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**